తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ బుధవారం 14-02-2024 పేజీల్-12

# తెలంగాణలో బదిలీల పర్వం

### 40 మంది మున్సిపల్ కమిషనర్లకు స్థాన చలనం

హైదరాబాద్,ఫిబ్రవరి13: తెలంగాణలో అధికారుల బదిలీల పర్వం కొనసాగుతోంది. తాజాగా 40 మంది మున్సిపల్ కమిషనర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. బుధవారంలోగా బదిలీ చేసిన కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ 40 మంది మున్సిపల్ కమిషనర్లు బుధవారమే కొత్త కార్యాలయంలో బాధ్యతలు తీసుకోవాలి. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికారుల బదీల ప్రక్రియ

మిగతా 2లో..



# సీఎంతో జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ భేటీ

హైదరాబాద్,ఫిబ్రవరి13: తెలంగాణలో కాంగ్రెస్ అధికారం అధిష్ఠించిన నాటి నుంచి అనేక మంది బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తున్నారు. అదే తరుణంలో మరో బీఆర్ఎస్ నాయకురాలు కూడా అదే బాట పట్టారు. గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌లు సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశామన్నారు. గత కొంత కాలంగా బీఆర్ఎస్‌లో అసంతృప్తిగా ఉన్న శ్రీలత.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపునుంచి బరిలో నిలవాలని భావిస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగానే సికింద్రాబాద్ నుంచి లోక్‌సభ టికెట్‌ను ఆశిస్తున్నట్లు తెలుస్తున్నపట్టికి.. దీనిపై ఎలాంటి స్పష్టత రాలేదు. భవిష్యత్తులో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. బీఆర్ఎస్ తెలంగాణలో అధికారం కోల్పోయినప్పటినుంచి ఆ పార్టీ నాయకుల్లో అనేక మంది కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు ఆశక్తి చూపుతున్నారు. అప్పట్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నలుగురు రేవంత్ రెడ్డిని కలవడంపై పెద చర్చే జరిగింది. అయితే, తమ నియోజకవర్గల్లో అభివృద్ధిపై నిధులు మంజూరు చేయాలని కోరేందుకే సీఎంను కాలిశాము తప్ప పార్టీ మారే ఉద్దేశం లేదని వారు చెప్పుకోచ్చారు.

మిగతా 2లో..

# ప్రజలకు నిజాలు చెప్పాల్సిన అవసరం తమపై ఉంది

### కేంద్రం పెత్తనాన్ని బీఆర్ఎస్ గత పదేండ్లుగా అడ్డుకున్నది
### అంధకారంలో తెలంగాణ రైతాంగం భవిష్యత్తు
### ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్ర విమర్శలు

హైదరాబాద్,ఫిబ్రవరి13:
తెలంగాణ నదీ జలాలపైన కేంద్రం పెత్తనానికి దాసోహమన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ చలో నల్లగొండ సభకు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో కేటీఆర్ తో పాటు సహచర ఎమ్మెల్యేలందరూ బహిరంగ సభకు ప్రత్యేక బస్సులో తరలారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే కాకుండా.. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు కూడా ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయమైన తెలంగాణ భవన్ నుంచి నల్లగొండ సభకు వెళ్లే క్రమంలో మాజీ మంత్రి కడియం శ్రీహరి మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ నదీ జలాల పైన కేంద్రం పెత్తనాన్ని గత పది సంవత్సరాలుగా అడ్డుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం అని చెప్పారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాత్రం కేవలం రెండు

మిగతా 2లో..




# కారుణ్య నియామకాలపై ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం

హైదరాబాద్,ఫిబ్రవరి13: కారుణ్య నియామకం కింద తెలంగాణా వాసులకు ఉద్దేశించిన ఉద్యోగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారిని నియమించడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె.కవిత అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్ర శాసనమండలిలో ప్రత్యేక ప్రస్తావన సందర్భంగా ఆమె ఈ అంశాన్ని లేవనెత్తారు. ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. స్థానికులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, దాని ప్రకారం గత బీఆర్ఎస్ ప్రభుత్వం చట్టాలు కూడా చేసిందన్నారు. అయితే, కొత్త కాంగ్రెస్ హయాంలో, పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలుకు చెందిన ఎ రామిరెడ్డి కుమారుడు ఎ రఘునాథ్ రెడ్డికి పాత ప్రభుత్వ ఉత్తర్వును ఉపయోగించి కారుణ్య ప్రాతిపదికన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ విభాగంలో ఉద్యోగం ఇచ్చారు.రఘునాథ్‌రెడ్డి పాఠశాల విద్యాభ్యాసం అంతా కర్నూల్‌లోనే జరిగిందని, అతను తెలంగాణ వ్యక్తి కాకపోయినప్పటికీ 2007 జూలై 12న ఇచ్చిన జీవోను కోట్ చేస్తూ కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వడం దారుణమని పేర్కొన్నారు.

మిగతా 2లో..

# రైతు రుణమాఫీపై అధికారుల అధ్యయనం



### రైతుల అప్పుల వివరాలు సేకరిస్తున్న అధికారులు
### డేటా రాగానే రుణమాఫీ అమలుచేస్తాం
### ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తాం
### ధరణి కమిటీ సభ్యుడు కోదండరెడ్డి కీలక ప్రకటన

హైదరాబాద్,ఫిబ్రవరి13:
రైతు రుణమాఫీపై ధరణి కమిటీ సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నేత కోదండరెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతుల అప్పుల వివరాలను అధికారులు సేకరిస్తున్నారని తెలిపారు. డేటా రాగానే రుణమాఫీ చేస్తామని స్పష్టంచేశారు. ధాన్యానికి మద్దతు ధర ఇస్తామని చెప్పారు. అలాగే బోనస్ కింద రూ. 500 చెల్లిస్తామన్నారు. వరికి మద్దతు ధర ప్రస్తుతం రూ. 2060 రూపాయలుగా ఉంది. తాము రూ. 2600 చెల్లిస్తామని కోదండరెడ్డి హామీ ఇచ్చారు. కాగా తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు వేగంగా చర్యలు తీసుకుంటోంది. 6 గ్యారంటీల్లో ఇప్పటికే

మిగతా 2లో..

# తెలంగాణలో బదిలీల పర్వం

మొదటిపేజీ తరువాయి..

కొనసాగుతోంది. చాలా శాఖల్లోనూ అధికారులకు స్థానచలనం కలుగుతోంది. ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖలోకి 395 మంది ఎంపీడీవోలను సర్కార్ వేరే చోటుకి పంపింది. అలాగే ఎక్సైజ్ శాఖలోనూ భారీగా బదిలీలు జరిగాయి.మరో రెండు నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ బదిలీలు జరుగుతున్నాయి. ఈసీ మార్గదర్శకాలతో ప్రభుత్వం 14 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్లకు స్థాన చలనం కల్పించింది. ఈ క్రమంలోనే తాజాగా కాంగ్రెస్ సర్కార్ 40 మంది మున్సిపల్ కమిషర్లను బదిలీ చేసింది.రానున్న రోజుల్లో మరికొన్ని శాఖల్లోనూ అధికారులకు స్థానచలనం జరిగే అవకాశాలున్నాయి. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందు ఎన్నికల విధులకు అనుబంధంగా ఉండే శాఖల్లోకి అధికారులను బదిలీ చేసే అవకాశం ఉంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ వస్తుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో బదిలీల ప్రక్రియను మరింత వేగవంతం చేశారు.

## కారుణ్య నియామకాలపై ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి..

అప్పటికి రాష్ట్రం కలిసే ఉందని, 2014 తర్వాత మన రాష్ట్ర అవసరాలకు తగ్గట్లుగా ఎన్నో నిబంధనలు మారాయని ఆమె చెప్పారు.
అలాంటప్పుడు రఘునాథ్‌రెడ్డికి కంపాషనేట్ అపాయింట్‌మెంట్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఇది చాలా దారుణమని, తెలంగాణ ప్రాంత బిడ్డలకు ఉద్యోగాల్లో అన్యాయం జరిగితే పోరాటం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు తెలంగాణ బిడ్డల పొట్ట కొట్టొద్దని కోరారు. ఈ సందర్భంగా అక్రమ నియామకం విషయాన్ని లేఖ రూపంలో మండలి చైర్మెన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ.. ప్రస్తుతం ఉన్న చట్టాల ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. అయితే సమస్యను పరిశీలించి అవసరమైతే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రాజెక్టుల పేరుతో దోచుకున్నారు

మేయిన్ పేజీ తరువాయి..

వస్తున్నాయని తెలిపారు. ప్రాజెక్టు రుణాలు, ఇతర ఖర్చులు కలిపి ఏటా రూ.25వేల కోట్లు అవసరమవుతాయని వివరించారు. "కుంగిన మేడిగడ్డను ఎవరూ చూడకుండా కేసీఆర్ కప్పిపుచ్చారు. ఈసీ అనుమతి పొంది రాహుల్ గాంధీ, నేను మేడిగడ్డను పరిశీలించాం. జరిగిన అవకతవకలపై నీటిపారుదల శాఖ మంత్రి విచారణకు ఆదేశించారు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణలో భారీగా లోపాలు ఉన్నాయని విజిలెన్స్ కమిటీ చెప్పింది. రీడిజైన్ పేరుతో కాళేశ్వరం చేపట్టి భారీగా అవినీతికి పాల్పడ్డారు. తన బండారం బయటపడుతుందని కేసీఆర్ గ్రహించారు. అవినీతి బయటపడకుండా ప్రజల దృష్టి మళ్లించేందుకే నల్గొండలో సభ పెట్టారు. చావు నోట్లో తల పెట్టానని కేసీఆర్ పదే పదే అంటున్నారు. అలా అని భావించే ప్రజలు రెండుసార్లు అవకాశం ఇచ్చారు. ప్రజలు రెండుసార్లు అవకాశం ఇస్తే.. ప్రాజెక్టుల పేరుతో దోచుకున్నారు. కాళేశ్వరంపై ప్రజల అనుమానాలు నివృత్తిచేయాలని ప్రభుత్వం భావించింది. శాసనసభ, ప్రజా కోర్టులో చర్చిద్దామని ఆహ్వానించాం. కాలు విరిగిందని శాసనసభకు రాలేని కేసీఆర్.. నల్గొండ సభకు ఎలా వెళ్లారు. కేసీఆర్ దోపిడీకి కాళేశ్వరం బలైపోయింది. అడిగితే సలహాలు ఇస్తానన్న కేసీఆర్



..కేఆర్ఎంబీపై చర్చ పెడితే అసెంబ్లీకి ఎందుకు రాలేదు. సభలో చేసిన తీర్మానం చక్కగా లేదని విమర్శిస్తున్నారు. అలాంటి తీర్మానానికి హరీశ్‌రావు ఎందుకు మద్దతిచ్చారు. ఆయన మాటలకు విలువ లేదా? కేసీఆర్ బెదిరించి బతకాలని చూస్తున్నారు. సీఎం కుర్చీ పోగానే.. నీళ్లు, ఫ్లోరైడ్ బాధితులు గుర్తొచ్చారా? కాలు విరిగిందని సాను భూతితో ఓట్లు పొందాలని చూస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వద్దకు వచ్చేందుకు కేసీఆర్ ఎందుకు భయపడుతున్నారు. రూ.వేల కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు కుంగితే చిన్న విషయంగా మాట్లాడుతున్నారు. ఏముంది చిన్న పిల్లర్లు కుంగాయని తేలికగా మాట్లాడుతున్నారు. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించింది కేసీఆరే. ప్రాజెక్టులను కేంద్రం నిర్వహించేందుకు గత ప్రభుత్వం నిధులు కూడా ఇచ్చింది. సాగునీటి శాఖపై అసెంబ్లీలో శ్వేతపత్రం పెడతాం.. కేసీఆర్ వచ్చి మాట్లాడాలి. ప్రజల కోసం బయటికి వెళ్లే అలవాటు కేసీఆర్‌కు ఏనాడూ లేదు. ఎంపీ ఎన్నికల్లో కొన్ని ఓట్లు తెచ్చుకునేందుకు కొత్త ఎత్తుగడ ఎత్తుకున్నారు" అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరారావుతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నేతలు ప్రాజెక్టును పరిశీలించిన వారిలో ఉన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ వంతెన కుంగిందని వార్తలు రాగానే తొలుత బీఆర్ఎస్ నేతలు స్పందించలేదు. ఏమీ పట్టనట్టు వ్యవహరించారు. ఆ ప్రాజెక్టుకు ఏమీ నష్టం జరగలేదని అన్నట్టు కిమ్మనకుండా ఉన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం మొదలుపెట్టిన రోజు కాళేశ్వరంలో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. ఆ సమయంలో రేవంత్ రెడ్డి అదే విషయాన్ని పదేపదే ప్రస్తావించారు. ఆ తర్వాత అన్నారం బ్యారేజ్ లో డ్యామేజ్ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోనికి అన్ని బ్యారేజ్ లది ఇదే పరిస్థితి అని నాడు కాంగ్రెస్ నేతలు మొత్తుకున్నారు. ఎన్నికల సమయంలో మేడిగడ్డ అంశంపై హాట్ టాపిక్ గా ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడటం వల్లే ప్రాజెక్టులకు ఈ పరిస్థితి దాపురించిందని రేవంత్ రెడ్డి అనేకసార్లు విమర్శించారు. అప్పటి సీఎం కేసీఆర్ సరైన శ్రద్ధ పెట్టకపోవడం వల్లే ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు జరిగాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతిపై విచారణ చేయిస్తామని హెచ్చరించారు. తొలుత సైలెంట్ గా ఉన్న బీఆర్ఎస్ నేతలు ఆ తర్వాత మేడిగడ్డపై స్పందించారు. బ్యారేజ్ కు డ్యామేజ్ జరగలేదని అప్పటి మంత్రి హరీశ్ రావు సన్నాయి నొక్కులు నొక్కారు. రెండు పిల్లర్ల మధ్య ఉండే గ్యాప్ ను చూసి పగుళ్లు అని ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నేతలపై ఎదురుదాడికి దిగారు. సోషల్ మీడియాలో ఫేక్ ఫోటోలు పెట్టి కాంగ్రెస్ నేతలను హేళన చేసే ప్రయత్నం చేశారు. మేడిగడ్డ సందర్శనలో భాగంగా ముఖ్యమంత్రి వెంట నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, గిరిజన శాఖ మంత్రి సీతక్క బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు మిగతా మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తోపాటు ఎంఐఎం సంబంధించిన ఇద్దరి ఎమ్మెల్యేలు ఒక ఎమ్మెల్సీ పాల్గొన్నారు.

# సీఎంతో జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కూడా సీఎంను కలిసి.. హైదరాబాద్‌లోని పలు ప్రాజెక్టుల గురించి ఆయనతో చర్చించినట్లు తెలిపారు. అంతే కాదు కేటీఆర్‌తో అత్యంత సన్నిహితంగా మెలిగిన వారిలో ఒకరు మాజీ జీహెచ్ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్. ఆయన కూడా ముఖ్యమంత్రిని కలిసి.. మల్కాజ్‌గిరి లేద సికింద్రాబాద్ లోక్‌సభ టికెట్ ఆశిస్తున్నట్లు రాజకీయ వార్గాల్లో చర్చలు వినిపిస్తున్నాయి.రామ్మోహన్ కలిసిన వారం వ్యవధిలోనే ఇప్పుడు డిప్యూటీ మేయర్ దంపతులు ముఖ్యమంత్రిని కలవడంతో ఇంకెంతమంది పార్టీని వీడనున్నారు అనే సందేహాలు మొదలైయ్యాయి. గత ఎన్నికల్లో జీహెచ్ఎంసీలో తక్కువ సీట్లు సాధించిన హస్తం పార్టీ.. ఈ సారి గెలుపే లక్ష్యంగా వ్యూహాలు సిద్ధం చేస్తోంది. అందులో భాగంగానే ఈ చర్చలు జరుగుతున్నాయని పార్టీ వర్గల్లో చర్చలు సాగుతున్న.. వీటిపై మరి కొన్ని రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# రైతు రుణమాఫీపై అధికారుల అధ్యయనం

మొదటిపేజీ తరువాయి..

రెండు అమల్లోకి తీసుకొచ్చింది. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. అలాగే ఆరోగ్యశ్రీ పథకం పరిధిని రూ. 10 లక్షలకు పెంచింది. ఇప్పుడు ఎంతో కీలకమైన రైతు రుణమాఫీ పథకాన్ని



అమలు చేసేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రకటించింది. ఈ స్కీమ్ ద్వారా ఎకరాకు రూ. 15 వేలు ఆర్థికసాయం అందిస్తామని తెలిపింది. రైతు కూలీలను ఆదుకుంటామని భరోసా ఇచ్చింది. వారికి ఏటా రూ. 12 వేలు ఇస్తామని భరోసా కల్పించింది. రైతుల రుణాలను మాఫీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఒకేసారి రూ. 2 లక్షల రుణాన్ని మాఫీ చేస్తామని ప్రకటించింది. ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకునే దిశగా చర్యలు ప్రారంభించింది. రైతు రుణమాఫీపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని.. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పారు.మరోవైపు 6 గ్యారంటీల్లో మిగిలిన పథకాలను అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రయత్నాలు చేస్తోంది. ఇచ్చిన హామీలను 100 రోజుల్లోపే అమలు చేస్తామని సీఎం చాలాసార్లు చెప్పారు. ఆ మాట నెలబెట్టుకునే దిశగా కార్యాచరణ మొదలుపెట్టారు. త్వరలో గృహజ్యోతి పథకాన్ని అమలు చేయనున్నారు. ఇప్పటికే ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అర్హులను నిర్ణయించే ప్రక్రియ కొనసాగుతుంది. గృహజ్యోతి స్కీమ్ ద్వారా 200 యూనిట్ ఉచిత విద్యుత్ ను పేదలకు అందిస్తారు.అలాగే రూ. 500కే గ్యాస్ సిలిండర్లు అందించేందుకు చర్యలు చేపట్టారు. మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల పథకంపైనా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇలా 6 గ్యారంటీలను అమలు చేయడానికి చిత్తశుద్ధితో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రయత్నాలు చేస్తోంది.

## ప్రజలకు నిజాలు చెప్పాల్సిన అవసరం తమపై ఉంది

మొదటిపేజీ తరువాయి..

నెలల్లోనే కృష్ణ, గోదావరి నది జలాల బోర్డులకు నదుల నిర్వహణను అప్పజెప్పిందని తెలిపారు.తెలంగాణ రైతాంగం భవిష్యత్తును అంధకారం చేసే ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ గళం ఎత్తిందని పేర్కొన్నారు. నది జలాల పరిరక్షణ కోసం, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈరోజు నల్గొండ జిల్లాలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ నిర్వహించే బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ భయపడిందని, మంగళవారం జరిగిన అసెంబ్లీలో తమపై అబద్దాలు ప్రచారం చేసిందన్నారు. తెలంగాణ ప్రజలకు నిజానిజాలు తెలియజేయాల్సిన అవసరం తమపై ఉందన్నారు మాజీ మంత్రి కడియం శ్రీహరి. ఈరోజు మా పార్టీ అధ్యక్షులు తెలంగాణ ప్రజలకు నది జలాల పైన, వాటిని కేంద్రానికి అప్పజెప్పితే వచ్చే నష్టాల పైన సభలో వివరిస్తారని తెలిపారు.
తెలంగాణ నదీ జలాల పైన కేంద్రం పెద్దనాన్ని ఎట్టి పరిస్థితులలో ఒప్పుకోమన్నారు. ఈరోజు ప్రారంభమైన జల ఉద్యమం మొదటి అడుగు మాత్రమే అని హెచ్చరించారు. భవిష్యత్తులో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు.



# విద్యార్థులు పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలి

– జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు

– చేవెళ్లలో ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు





**చేవెళ్ల ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి):** విద్యార్థులు చిన్నప్పటి నుంచే విద్యపై ఆసక్తి కనబరుస్తూ పోటీతత్వాన్ని పెంపొందించుకుంటే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని వీరయ్య ఫంక్షన్ హాల్ లో చేవెళ్ల, మొయినాబాద్, షాబాద్ శంకర్పల్లి మండలాల్లో గల ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి సుశీంద్ర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు అందరూ ఇష్టపడి చదివి పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచాలన్నారు. చదువు ద్వారానే పేదరికాన్ని నిర్మూలించవచ్చునని, తద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. బాగా చదువుకొని మీ గ్రామానికి, మీ పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు రాయాలని చెప్పారు. ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్, మోటివేషనల్ స్పీకర్ లక్ష్మణ్, విషయ నిపుణులు అక్బర్, కల్పన, సోలోమాన్, నాగేష్ బాబు, మహిపాల్ రెడ్డి, రియాజ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీ లు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16 న జరిగే సమ్మెను జయప్రదం చెయ్యండి

– ఏఐటీయూసీ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి )** మే 16 న నిర్వహించ తలపెట్టిన అఖిల భారత రైతు కార్మికుల భారత సమ్మెను జయప్రదం చేయాల్సిందిగా కోరుతూ నేడు కుత్బుల్లాపూర్ ఏఐటీయూసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ నుండి ఐడీపీఎల్ వరకు ఆటో ర్యాలీ ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి స్వామి,శ్రీనివాస్ లు జండా ఊపి ప్రారంభించగా ఐడీపీఎల్ వద్ద జరిగిన సమావేశానికి హరినాథ్ అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా ఉమ మహేష్, సీఐటీయూ అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ బీజేపీ మోడీ అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ వ్యక్తులైన ఆధాని,అంబానికి లాభం చేకూరేలా చేసి రైతులను,కార్మికులను మోసం చేస్తున్నారని విమర్శించారు. రైతుల లాభాలను రెట్టింపు చేస్తానని చెప్పిన మోడీ రైతుల ఖర్చులను మాత్రం రెట్టింపు చేసి ఎలాంటి ఆదాయం పెరగకుండా మరింత దిగజారేలా చేసారని, బీజేపీ తీసుకిరదాల్చిన రైతు చట్టాల వల్ల వస్తువులు బ్లాక్ మార్కెట్ ఏర్పడి రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని కావున ధరలు తగ్గాలంటే మోడీని రానున్న ఎన్నికల్లో ఓడగొట్టాలని దానికి సంకేతంగా జరిపే సమ్మె లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు రాములు,ఆటో యూనియన్ నాయకులు రాజకుమార్, ఎల్లస్వామి,పూర్ణచందర్,గోపి,ప్రభాకర్,కరుణాకర్ లు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి )** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మంగళవారం రోజు( ర్.జీ.కే కాలనీ లో (సీసీ. రోడ్స్ ).పనులను ప్రారంభించి తదితర సమస్యలపై డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం తను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. .సీసీ. రోడ్డ్ . పనులను ప్రారంభించారు ఈ లికార్యక్రమంలో. గంగా సంతోష్. ప్రభాకర్. వనం శీను. అంజయ్య. పరశురాం. గిరిబాబు. భూపతి రెడ్డి. మాధవి. తదితరులు పాల్గొన్నారు

# జాతీయ సమావేశానికి తరలివెళ్లనున్న ఎమ్మార్పీఎస్ నేతలు..!

– తాలూకా ఇన్చార్జి పెంటనోళ్ల రవికుమార్ మాదిగ

**నందిగామ, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాలు సికింద్రాబాద్ లో జరిగే జాతీయ సమావేశానికి రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పెంటనోళ్ల రవికుమార్ మాదిగ ఆధ్వర్యంలో షాద్నగర్ నుండి ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ నాయకులు భారీ సంఖ్యలో జాతీయ సమావేశానికి తరలి వెళ్ళనున్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అనంతయ్య మాదిగ, చెన్నగళ్ళ శ్రావణ్ కుమార్ మాదిగ, తొంట జంగయ్య తదితరులు వెళ్లనున్నారు.



# ఛలో నల్గొండ భారీ బహిరంగ సభకు బయలుదేరిన

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్



**కొత్తూరు ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీ నుండి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహించే మాజీ సీఎం భారీ బహిరంగ సభకు టిఆర్ఎస్ నాయకులతో కలిసి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కృష్ణ బేసిన్ ప్రాజెక్టులను కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డు కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ.. కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడుకునేందుకు తెలంగాణ సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఛలో నల్లగొండ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్,మాజీ మండల అధ్యక్షుడు పెంట నోళ్ళ యాదగిరి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు వీరమోని శ్రీను ముదిరాజ్,గణేష్,మేకల రాఘవేందర్ యాదవ్,నవీన్, చాంద్ పాషా,డ్రైవర్ లక్ష్మణ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీఓ నరేందర్ రెడ్డికి సన్మానం

ఎంపీడీఓను సన్మానించిన ఎంపీపీ కొప్పు సుకన్య భాష



**యాచారం, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** మండల పరిషత్ కార్యాలయంలో నూతన ఎంపీడీఓగా నరేందర్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో యాదాద్రి భువనగిరి నుండి ఇక్కడికి బదిలీపై వచ్చినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కొప్పు సుకన్య తన ఛాంబర్ లో నూతనంగా విధులు చేపట్టిన నరేందర్ రెడ్డిని స్వాగతిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. మండలంలో అన్ని గ్రామాలు మరింత అభివృద్ధిని సాధించేలా అభివృద్ధికి పాటుపడుతూనే ఉత్తమ అధికారిగా మన్ననలు పొందాలని ఎంపీపీ కోరారు. కాగా ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వర్తించిన విజయలక్ష్మి వికారాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. కార్యక్రమంలో ఎంపీఓ ఉమారాణి, ఎఈ ఉస్మాన్, ఏపీఓ లింగయ్య, సూపరిండెంట్ శైలజ ఇతరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవంలో పాల్గొన్న చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :** జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం 53వ కల్యాణోత్సవం సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మంగళవారం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి వారిని దర్శించుకునారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ని దేవాలయ ధర్మకర్త గుజ్జల పాపిరెడ్డి ఇతర దేవాదాయ కమిటీ సభ్యులతో కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో కార్యక్రమంలో గుజ్జల పాపిరెడ్డి, కే నరేందర్ రెడ్డి,రొండ్ల మహేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సంజీవరెడ్డి,గణేష్,బుచ్చిరెడ్డి, వీరారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,వెంకటరెడ్డి మరియు ఇతర కమిటీ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## దళితులపై దాడులు అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

– కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి నర్సింహా

– 16న బంద్ నేపథ్యంలో కరపత్రాల ద్వారా ప్రజల్లో చైతన్యం



**యాచారం, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్లయినా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోగా హామీల అమలులో కేంద్ర బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి నర్సింహా అన్నారు. ఈ నెల16 న దేశ వ్యాప్త గ్రామీణ భారత్ బంద్ నేపథ్యంలో బంద్ ను జయప్రదం చేయాలని మంగళవారం మేడిపల్లిలో కర పత్రాల ద్వారా ప్రజల్ని చైతన్యం చేశారు. నర్సింహా మాట్లాడుతూ.. దేశంలో దళితులపై జరుగుతున్న దాడులు అరికట్టడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫ్లమైందని బిజెపి ప్రభుత్వం నుండి భారత రాజ్యాంగ రక్షణ దళితుల హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి ప్రభుత్వంపై ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి శ్రీరాముని అక్షింతల పేరుతో ప్రజలను మోసం చేయడమేనని మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు దారా దత్తం చేస్తుందని విమర్శించారు. విపరీతంగా పెరిగిన నిత్యావసర ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలపై పెనుబారాన్ని మోపుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న జరిగే బంద్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలతో తెలంగాణకు తీరని అన్యాయం

– జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి

– కాలయాపనలు మాని తెలంగాణ అభివృద్ధిపై దృష్టి సారించాలి

– నల్లగొండ సభకు భారీగా తరలిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వ తొందరపాటు నిర్ణయాలతో తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం జరుగుతున్నదని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి తీవ్రంగా విమర్శించారు. కృష్ణా నీటి ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగించడానికి జరుగుతున్న కుట్రలకు వ్యతిరేకంగా మంగళవారం నల్లగొండలో నిర్వహించిన భారీ బహిరంగసభకు నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. కృష్ణానది ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడం కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయమని మండిపడ్డారు. గత పదేండ్లుగా కేంద్ర ప్రభుత్వం ఎంతగా ఒత్తిడిపెట్టినా కేసీఆర్ ప్రభుత్వం తలొగ్గలేదని ఆయన గుర్తుచేశారు. కానీ ఇటీవల అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నెలరోజులలోపే ప్రాజెక్టుల అప్పగింత ఒప్పందాలపై సంతకాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. కృష్ణానది ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడం దక్షిణ తెలంగాణకు మరణశాసనం రాయడమేనన్నారు. ప్రాజెక్టుల అప్పగింతకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ ఉద్యమబాట పట్టడంతో రాష్ట్ర ప్రభుత్వం నష్టనివారణ చర్యలు చేపట్టిందని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలిగించే చర్యలు చేపడితే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అబద్దాలతో కాలయాపనలు చేయడం మానేసి తెలంగాణ అభివృద్ధిపై దృష్టి సారించాలని కాంగ్రెస్ పాలకులకు ఆయన సూచించారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ చంద్రయ్య , ఎంపిపిలు నర్మద , కృపేష్ , జెడ్పిటిసి జంగమ్మ , మండల పార్టీ అధ్యక్షులు బుగ్గరాములు , రమేష్ గౌడ్ , చీరాల రమేష్ , కిషన్ గౌడ్ , కార్యదర్శులు భాస్కర్ రెడ్డి , పాశ్చ బాష , బహదూర్ నాయక్ , కోట వెంకట్ రెడ్డి తదితరులు పెద్దసంఖ్యలో సభకు తరలివెళ్లారు.

## మారుతీ సుజుకి టూర్ శ్రేణి 5 లక్షల విక్రయాలు




**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ వాణిజ్య వాహన శ్రేణి ఐన మారుతీ సుజుకి టూర్ శ్రేణి దేశంలో 5 లక్షల విక్రయాల మైలురాయిని చేరుకుందని మారుతీ సుజుకీ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్, సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశాంక్ శ్రీవాస్తవ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తమ టూర్ శ్రేణి విశ్వసనీయ భాగస్వామిగా వ్యవరిస్తోందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండేలా అవసరమైన ఫీచర్లను కూడా కలిగి ఉంటాయన్నారు. సిఎన్జీ పవర్ ట్రైయిన్ ఎంపిక ప్రయాణ ఖర్చును గణనీయంగా తగ్గిస్తుందన్నారు. ట్రావెల్, టూరిజం నుండి యాప్ అగ్రిగేటర్లు, ఉద్యోగుల రవాణా వరకు, వాణిజ్య వాహన రంగంలోని వివిధ అప్లికేషన్లను పరిష్కరించడంలో టూర్ పరిధి కీలకమైనదన్నారు.

## నల్గొండ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ

– మాజీ మంత్రి కేటీఆర్‌కు పుష్పగుచ్చం అందజేత

**కొత్తూరు ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)** నల్లగొండలో జరిగిన కృష్ణా నది జలాల తెలంగాణ హక్కుల పరిరక్షణ జల జంగల్ కార్యక్రమానికి బిఆర్ఎస్ సీనియర్ నేత ఎమ్మె సత్యనారాయణ హాజరయ్యారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు. కృష్ణానది ప్రాజెక్టులను కేఆర్ఎంబి కి అప్ప జెప్పే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ నల్లగొండలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. ఈ బహిరంగ సభకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరై ప్రజలకు రైతులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కృష్ణా నది పై కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న తీరు పట్ల కృష్ణా పరివాహక ప్రాంత రైతులు అన్యాయానికి గురై అవకాశముందని రైతులు కార్యకర్తలు, కె ఆర్ ఎం బి కి అప్పజెప్పితే రైతులకు జరిగే నష్టాన్ని సభా వేదికగా వివరించారు.



## నల్గొండ సభకు బయలుదేరిన బీఆర్ఎస్ శ్రేణులు



**(ప్రజా జ్యోతి ఫిబ్రవరి13/ తలకొండపల్లి)** కృష్ణానది ప్రాజెక్టులపై తెలంగాణ హక్కుల కోసం ఛలో నల్గొండ సభకు కె.సి.ఆర్ పిలుపు మేరకు కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం నుండి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నల్గొండ లో జరిగే భారీ బహిరంగ సభకు కదిలిన బీ.ఆర్.ఎస్ శ్రేణులు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, గౌతరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి,దస్తగిరి, యదయ్య, సుధాకర్,శ్రీశైలం,సత్యం గౌడ్,అశోక్, భగవంతు, సంపత్,మల్లేష్ ,వినోద్,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ ఏఎన్ఎం మల్లమ్మ సస్పెండ్

– ఏడాది క్రితం టీకా వికటించి పసికందు మృతి

– ఏఎన్ఎం మల్లమ్మ నిర్లక్షమే కారణమని తల్లిదండ్రుల ఫిర్యాదు

– విచారణ చేపట్టిన అధికారులు

– న్యాయస్థానం చొరవతో తాత్కాలికంగా విధుల నుంచి భహిష్కరించిన అధికారులు

– బహిష్కరణ లేఖను తల్లిదండ్రులకు అందజేసిన పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ హరికిషన్

**కొత్తూరు ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)** తిమ్మాపూర్ ఏఎన్ఎం మల్లమ్మ పై జిల్లా వైద్యాధికారులు తాత్కాలిక సస్పెన్షన్ వేటు వేశారు.వివరాల్లోకి వెళితే.. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడకు చెందిన సునీత భర్త సురేష్ దంపతులు తమ కుమారునికి టీకా వేయించేందుకు 2022 నవంబర్ 11న తిమ్మాపూర్ సబ్ సెంటర్ కు తీసుకెళ్లారు. అక్కడ వీధుల్లో ఉన్నా ఏఎన్ఎం మల్లమ్మ నిర్లక్ష్యంగా టీకా వేయడంతో టీకా వికటించి ఆ చిన్నారి మృతి చెందాడు. దీంతో వారి తల్లిదండ్రులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగకపోవడంతో కోర్టును ఆశ్రయించారు. కేసు విచారించిన జిల్లా కోర్టు మల్లమ్మ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారులు ఆమెను తాత్కాలికంగా విధుల నుంచి తొలగించారు. త్వరలో కమిటీ వేసి విచారణ చేపట్టనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. సస్పెన్షన్ జీవో కాపీని చిన్నారి తల్లిదండ్రులకు మంగళవారం మండల వైద్యాధికారి డాక్టర్ హరికిషన్ అందజేశారు.



# కొత్తూరు మాందోని మైసమ్మ ఆలయంలో చోరీ

– బంగారం, వెండి, హుండీలోని నగదు ఎత్తుకెళ్లిన దుండగులు



**కొత్తూరు ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీలోని భవాని నగర్ కాలనీలో మాందోని మైసమ్మ ఆలయంలో దొంగలు పడి బంగారం,వెండి, నగదు ఎత్తుకెళ్లారు.ఎస్సై జి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తూరు మున్సిపాలిటీలోని మాందోని మైసమ్మ ఆలయంలో పూజారి గజవాడ విద్యాసాగర్ మంగళవారం ఉదయం మాందోని మైసమ్మ ఆలయానికి వెళ్లారు.అయితే ఆలయం తెరిచి ఉండడం ఆయనకు కనిపించింది.ఆలయంలోకి వెళ్లి చూడగా అమ్మవారి ముక్కుపుడక,మంగళసూత్రం, వెండి కిరీటం,తీర్థం గిన్నె, హుండీ కనిపించలేదు. దీంతో గ్రామ పెద్దలకు విషయాన్ని తెలియజేశాడు.పూజారి గజవాడ విద్యాసాగర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై జి శ్రీనివాస్ తెలిపారు . ఆలయాన్ని సీఐ నరసింహారావు మంగళవారం పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

# ఆధార్ సెంటర్ ఏర్పాటుకై కలెక్టర్

కార్యక్రమంలో వినతి పద్మ అనిల్ ముదిరాజ్

**(ప్రజా జ్యోతి ఫిబ్రవరి13/ తలకొండపల్లి)** తలకొండపల్లి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. పిల్లలకు నూతన ఆధార్ కార్డులు తీయాలి అన్న , పేరు, అడ్రస్, మార్చాలి అన్న, ప్రస్తుతం అందరి ఆధార్ కార్డులో అడ్రస్ జిల్లా మహబూబ్ నగర్, రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఉంది, వాటిని అప్డేట్ వేయించాలి అంటే నగర్ కర్నూలు, మహబూబ్ నగర్ లోని, వెల్దండ కల్వకుర్తి ఊరుకొండ పేట మిడ్జిల్ జడ్చర్ల మండలాలకు వెళ్లాల్సి వస్తుంది అక్కడ ఆధార్ సెంటర్ల దగ్గర జనాలు భారులుగా ఉండటంతో రెండు లేదా మూడు సార్లు వెళ్ళవలసి వస్తుంది, కావున మండల ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అధికారులు ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయవలసిందిగాకలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది వారితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ సభకు భారీగా బయలు దేరిన బిఆర్ఎస్ శ్రేణులు




**యాచారం, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో నల్గొండలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు మంగళవారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నెల రోజులలో కృష్ణానది ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగించి తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేసిందని అన్నారు. అమలుకు సాధ్యం కాని ఆరు గ్యారంటీల పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని అన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని రైతు సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తూనే పెద్దపీట వేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో ప్రజల ప్రయోజనాలకు ఆటంకం కలిగితే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని అన్నారు. జడ్పిటిసి చిన్నోల్ల జంగమ్మ యాదయ్య, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రామచంద్రయ్య, మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు బండి మీది కృష్ణ, నాయకులు కోలం అనంతరెడ్డి, మక్కపల్లి శ్రీను, అంకని ఈశ్వర్, మొహ్మద్ ఖాజు తదితరులు సభకు బయలుదేరిన వారిలో ఉన్నారు.

# ఆరు గ్యారెంటీల అమలుపై ప్రజలు ఆందోళన చెందవద్దు

కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాల అమలుపై ప్రజలు ఆందోళన చెందవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలవుతాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధగో ని జంగయ్య గౌడ్ అన్నారు. మంగళవారం ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామ శాఖ అధ్యక్షులు రావుల భాష అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జంగయ్య మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు అమలు విషయంలో ప్రతిపక్ష పార్టీలు లేని పోని ఆరోపణలు చేస్తున్నాయని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజా సంక్షేమం కోసం ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. అన్ని సంక్షేమ పథకాలు అమలుకు కాస్త సమయం ఆలస్యమైనా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి గ్రామాల్లో పర్యటిస్తూనే అభివృద్ధి పనులతో పాటు ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారని నియోజకవర్గం మరింత అభివృద్ధిని సాధించాలంటే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మంత్రి పదవిని ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ఇతరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేయడం అదృష్టంగా భావించాలి

– జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి





**వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి13( ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేయడం తమ అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో బదిలీపై వెళ్తున్న జిల్లా అధికారులకు ఆత్మీయ వీడుకోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న జిల్లా అధికారులు సీఈఓ జానకి రెడ్డి, డిప్యూటీ సీఈవో సుభాషిని, డిపిఓ తరుణ్ కుమార్, డిఆర్డిఓ కృష్ణన్, డిడబ్ల్యుఓ లలిత కుమారి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర, డిఎల్పిఓ అనిత లను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఆత్మీయ వీడుకోలు సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అధికారులు అంకితభావంతో ప్రజలకు సేవలందించే క్రమంలో సంతృప్తిని కలిగిస్తుందని అన్నారు. పదిమందికి మేలు చేసినప్పుడే ఉద్యోగానికి న్యాయం చేసిన వారమవుతామని తెలిపారు. జిల్లాలో సమర్థవంతంగా పనిచేసిన అధికారులు బదిలీ అయినప్పటికీ ఉద్యోగ నిర్వహణలోఎక్కడికి వెళ్లినా కొత్త ఆలోచన విధానంతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో కష్టపడి పనిచేసే అధికారులు బదిలీ అవుతున్న క్రమంలో బాధ ఉన్నప్పటికీ ఇప్పటివరకు జిల్లాకు మీరు అందించిన సేవలు సంతృప్తిని కలిగించిందని ఆయన అన్నారు. బదిలీ అయిన అధికారులు తాము పనిచేసే ప్రాంతాల్లో కూడా సిబ్బంది సహాయ సహకారాలతో ఉత్తమ సేవలందించాలని కలెక్టర్ అభిలాషించారు. ఉద్యోగులందరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే ఉద్యోగానికి న్యాయం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రేణుకా దేవి, డిసిఎస్ఓ రాజేశ్వర్, డీఎస్సీడబ్ల్యుఓ మల్లేశం, డిటిడబ్ల్యూ కోటాజి, డివైఎస్ఓ హనుమంతరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబుమోజస్, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ అధికారి అనిల్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామి రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ చల్మారెడ్డి , డీఎంహెచ్ఓ పల్వన్ కుమార్, డిబిసిడబ్ల్యూఓ ఉపేందర్, డిఎల్పిఓ శంకర్ నాయక్, ఏంపివో నాగరాజు, జిల్లా అధికారులు, ఏంపిడీవోలు, ఎంపివో లు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో

# 'నల్గొండ బహిరంగ సభ'కు తరలిన గులాబీ శ్రేణులు





**మల్కాజిగిరి, ఫిబ్రవరి 13, (ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో 'చలో నల్గొండ బహిరంగ సభ' కు మంగళవారం మల్కాజి గిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజిగిరి నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని 6 డివిజన్ ల నుంచి గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున బహిరంగ సభకు బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కృష్ణా నది జలాలపై తెలంగాణ రాష్ట్ర ప్రజ హక్కులను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అను సరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని వ్యతి రేకిస్తూ బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు తామం తా మల్కాజిగిరి నియోజ క వర్గం నుండి 100 కు కార్లు,20 బస్సులలో బయలు దేరి వెళు న్నట్లు చెప్పారు.

# సిపి సుధీర్ బాబుకు గాంధీజీ జ్ఞాపిక బహుకరణ

– అందజేసిన గాంధీ సంస్థల ప్రతినిధి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :** జి.సుధీర్ బాబు ఐపిఎస్ కమీషనర్ ఆఫ్ పోలీస్ రాచకొండ కమిషనరేట్ నుండి బదిలీపై వెళుతున్న సందర్భంగా కమిషనర్ ఆఫ్ పోలీస్ జి.సుధీర్ బాబుని గాంధీ సంస్థల ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి గాంధీజీ జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవిబి.కృష్ణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జి.సుధీర్ బాబు పోచంపల్లి రాష్ట్రపతి సందర్శన కార్యక్రమం విజయవంతం చేసేందుకు ఎంతో కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా వారిని గాంధీజీ జ్ఞాపికతో సత్కరించుకోవడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ సంస్థల పర్యావరణ విభాగం రాష్ట్ర కార్యదర్శి టి.సురేందర్ రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో సిపిని మర్యాదపూర్వకంగా కలిసి గాంధీజీ జ్ఞాపికను అందజేశారు.

## ఎస్పీ కోటిరెడ్డిని కలిసిన నూతన డిటిసి ఇన్స్పెక్టర్ వెంకట్ రామ్



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ రైల్వే నుండి డీటీసీ ఇన్స్పెక్టర్ గా బదిలీపైన వచ్చిన ఎం.వెంకట్ రామ్ మంగళవారం జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇన్స్పెక్టర్ వెంకట్రామ్ కు ఎస్పీ అభినందనలు తెలియజేశారు. డిటిసిలో మెరుగైన పోలీసులను తయారు చేయడానికి కృషి చేయాలని అన్నారు.

# వీధి కుక్కల దాడిలో 50 గొర్రె పిల్లలు మృతి



**పరిగి, ఫిబ్రవరి 13: (ప్రజా జ్యోతి)** దోమ మండల పరిధిలో కొత్తపల్లి గ్రామానికి చెందిన మల్లేష్ యాదవ్ అని రైతు జీవనోపాధి నిమిత్తం ఐదు లక్షలు అప్పుచేసి గొర్రె పిల్లలతో పెంచుతున్నాడు. సోమవారం రాత్రి వీధి కుక్కల దాడిలో సుమారు 50 గొర్రెపిల్లలు మృతి చెందాయి. విధి కుక్కలు విచ్చల విడిగా గ్రామంలో సంచరించడం వలన ప్రమాదకరంగా మారిందని. విధి కుక్కలు వలన పసి పిల్లలకు కూడ హాని సంభవించే ప్రమాదం వుందని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే ఆ రైతుకు సహాయం చేసి ఆదుకోవాలని పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి తరపున ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ డిమాండ్ చేసారు.

## వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవ నిర్వహణ సన్నాహక సమావేశం

- ఉత్సవాలు వైభవంగా జరిగేలా ప్రజలంతా సహకరించాలి

- ఎంపీటీసీ చీరాల రమేష్



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** ఆరుట్లలో శ్రీశ్రీశ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కల్యాణోత్సవం, స్వామి వారి ఊరేగింపు నిర్వహణ సన్నాహక సమావేశం గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీటీసీ చీరాల రమేష్, కావలి శ్రీనివాస్ ఇతరులు హాజరయ్యారు. రమేష్ మాట్లాడుతూ ఈనెల 22 నుంచి 26 వరకు ఉత్సవాలు జరగనున్నాయని ఈ క్రమంలో ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు కొనసాగుతున్నాయని అన్నారు. ఉత్సవాలు వైభవంగా జరిగేలా ప్రజలంతా సహకరించాలని కోరారు. సమావేశంలో మాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ జంగయ్య గౌడ్, పాక్స్ డైరెక్టర్లు జనార్దన్ రెడ్డి, పద్మ శ్రీశైలం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు నూతన మున్సిపల్ కమిషనర్‌గా ఎన్ బాలాజీ

- ప్రస్తుత కమిషనర్ వీరేందర్ బదిలీ



**కొత్తూరు ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)** రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో అధికారుల బదిలీల ప్రక్రియ శరవేగంగా కొనసాగుతుంది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తూరు మున్సిపల్ నూతన కమిషనర్ గా ఎన్.బాలాజీ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఆయన ప్రస్తుతం నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్నారు.ప్రస్తుత కమిషనర్ వీరేందర్ చిట్యాలకు బదిలీ అయ్యారు.

## టిసిఆర్‌పిఏ, డైరీ ఆవిష్కరణ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి13:**నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని చేతులమీదుగా సి ఆర్ పి ల డైరీ ఆవిష్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ సిఆర్పిల పనితీరు క్షేత్రస్థాయిలో చాలా బాగుందని విద్య శాఖ లో వారు కీలకపాత్ర వహిస్తున్నారని చెప్పడం జరిగింది. కావున వారిని వెంటనే రెగ్యులరైజ్ చేసి మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్ గని, ఏఎంవో విద్యాసాగర్ సార్, సెక్టోరియల్అధికారి శ్రీనివాస్ సార్, మండల విద్యాధికారి గోపాల్ నాయక్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,పిఆర్టియు జిల్లా అధ్యక్షులు నర్సింహ రెడ్డి మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు టిసిఆర్పిఏ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి రాజు, రవి నాయక్, కాలప్ప మహిపాల్ ,ఉమా పాల్గొన్నారు.

## ఈనెల 18న కోస్గికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక






**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి13:**నారాయణపేట జిల్లాలో ఈనెల 18న కోస్గి పట్టణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అధికారులకు కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో మాట్లాడుతూ ఈనెల 18న కోస్గి పట్టణంలోని పలు ప్రారంభోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానునందున అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఫంక్షన్ హాల్ లో వెయ్యి మంది కూర్చోవడానికి వీలుగా ఏర్పాటు చేయాలన్నారు. బహిరంగ సభ ద్వారా ముఖ్యమంత్రి పాల్గొని ఈ కార్యక్రమానికి భోజన ఏర్పాట్లు,త్రాగునీరు ఇతర సదుపాయాలు కల్పించాలన్నారు.ఆర్ అండ్ బి శాఖ, మున్సిపాలిటీ ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని శాఖల అధికారులు ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్,అశోక్ కుమార్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దూర్‌లో ఊరి వేసుకొని ఓ మహిళల మృతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి13:**నారాయణపేట జిల్లా మద్దూర్ లో మంగమ్మ (45)ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నారాయణ పేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది.గాత కొన్ని రోజులుగా అనారోగ్యం మరియు బ్యాక్ పెన్ తో బాధపడుతూ ఏలాంటి పనికి వెళ్లకుండా ఇంటి దగ్గరనే ఉండేది.అనారోగ్య సమస్యతో జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఫ్యాన్ కు ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది అన్ని బార్య మరణం పై ఎలాంటి అనుమానం లేదు అన్ని మృతురాలి భర్త బొబ్బిలి శ్యములు పిర్యాదు చేశారు.కావున పోలీస్ కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ఎ.రాం లాల్ తెలిపారు.

## ఉపాధి హామీలో వంద రోజులు పూర్తిచేసిన 64 కుటుంబాలే



గజ్వేల్ మండల్ లో ఉపాధి హామీ పని చేసిన కుటుంబాలు చాలా తక్కువగానే ఉన్నాయని చెప్పక తప్పదు.మండల్ పరిధిలో 25 గ్రామ పంచాయతిలలో ఉపాధి పనులు నత్తనడక నడుస్తున్నయనడంలో సందేహమే లేదు.ఒక వైపు మల్లన్న ముంపు గ్రామలైన వేములఘట్,ఎర్రవళ్ళి, ఏటిగడ్డ కిష్టాపూర్, బ్రహ్మణ బంజేరు పల్లి,సింగారం,పల్లే పహడ్ గ్రామాలలో అసలే పనిని చూపించకపోవడం వలన చేసేదిలేక ఇబ్బందులుపడుతూ పారా పనులకు పొతున్నా పరిస్థితున్నది.గజ్వేల్ మండల్ లో మెత్తం జాబ్ కార్డుకలవారు 9499 ఉన్నప్పటికీ అందులో యాక్టివ్ జాబ్ కార్డుకుటుంబాలు 6,595 లో 18,273 కూలీలలో క్రియశీలకంగా పనిచేసే వారు 11,262 మంది ఉన్నారు.చట్టం ప్రకారం ప్రతి కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో 100 రొజుల పనిదినాలు కల్పించాలి కాని ఈ ఆర్థిక సంవత్సరం 2023బి24లో గజ్వేల్ మండల్ లో కేవలం 64 కుటుంబాలు మాత్రమే 100 రొజులు పూర్తి చేసుకోవడం పట్ల తీవ్ర అసంపూర్తి వ్యక్తమవుతుంది.6 వేలకు పైగా కుంటుబాలు ఉంటే వెయ్యి జాబ్ కార్డులకు 10 మంది చొప్పున 100 రొజులు కల్పించడం పట్ల పని పట్ల అధికారుల శిత్తశుద్ధికి నిదర్శనం.ఈ ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతున్న పనిదినాలు మాత్రం పెరగడం లేదు.

## బిజెపి మండల నూతన అధ్యక్షులు యంజి దుర్గయ్యకు ఘన సన్మానం



**జహీరాబాద్, ఫిబ్రవరి 13( ప్రజా జ్యోతి న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురం నర్సిములు ముదిరాజ్ మరియు రాష్ట్ర సలదారులు వై.కృష్ణ జహీరాబాద్ బిజెపి పార్టీ మండల నూతన అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి యం.జి.దుర్గయ్య కి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో బి.సి సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉల్లిగడ్డ వెంకటేష్, బెండి శివకుమార్, మల్లేష్, పి.హరీష్ తదితరులు పాల్గొని ఇక ముందు దుర్గయ్యకి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించు ఆశిస్తూ దుర్గయ్య కి అభినందనలు తెలుపడం జరిగింది.

# కేసీఆర్ సభకు తరలి వెళ్ళిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** నల్లగొండలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కెసిఆర్ భారీ బహిరంగ సభకు కొండపాక మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బారాస మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, రైతుబంధు సమితి మాజీ మండల కన్వీనర్ ర్యాగల దుర్గయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే కృష్ణా జలాలపై హక్కులు కేంద్ర ప్రభుత్వానికి అప్పగించడాన్ని నిరసిస్తూ కేసిఆర్ ఉద్యమం చేపట్టారని, కృష్ణా జలాల నీటి హక్కులు తెలంగాణకే ఉండాలనే ఉద్దేశంతో కేసిఆర్ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు నాయకులంతా కలిసి స్వచ్ఛందంగా తరలి వెళు తున్నామన్నారు. ఎన్ని రోజులకైనా, ఏ పరిస్థితుల్లోనైనా తెలంగాణ రాష్ట్రానికి, తెలంగాణ ప్రజలకు కేసీఆర్ శ్రీరామరక్ష అని అన్నారు. తెలంగాణకు అన్యాయం చేయాలనీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని ఖండించాలని, నీళ్ళ కోసం మళ్లీ పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బారాస తాజా మాజీ సర్పంచులు ముత్యాల కనకయ్య, పిడిశెట్టి శ్రీనివాస్, బారాస సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు, గొట్ట ఐలయ్య, సున్నం భాస్కర్, ఏమల్ల రాజిరెడ్డి, యాటెల్లి మల్లయ్య, అర్జున పట్ల కనకయ్య, దొమ్మాట చంద్రశేఖర్, ముత్యంరావు, నీల వెంకటేశం, బందారం మాజీ ఉపసర్పంచ్ వెంకటేశం, గుర్రాల రామస్వామి, చిక్కుడు భాను, దబ్బేట ప్రభాకర్, దబ్బెట బాబు, గుర్రాల రాజు, కెమ్మసారం సంతోష్, సార్ల వెంకటేష్, గాదగోని రాకేష్ గౌడ్ తో పాటు నాయకులు, కార్యకర్తలు నల్లగొండకు తరలి వెళ్లారు.

# గౌరయపల్లిలో దొంగల బీభత్సం

– 6 ఇళ్లల్లో వరుస దొంగతనాలు

– చోరీ జరిగిన ఇళ్లను పరిశీలించిన చేర్యాల సిఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు





**సిద్దిపేట(కొమురవెల్లి) ప్రజాజ్యోతి:** కొమురవెల్లి మండలం గౌరయపల్లి గ్రామంలో సోమవారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు.తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసుకొని దొంగలు చోరీలకు పాల్పడ్డారు బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బొచ్చు. లక్ష్మీ ఇంట్లో తులం బంగారం, ఆరుతులాల వెండి. రూ21 వేలు నగదు, నీల కనకయ్య ఇంట్లో 10 తులాల బంగారం నరెడ్ల మల్లవ్వ ఇంట్లో రూ.20 వేల నగదు, సన్నపురి రాములమ్మ ఇంట్లో 20 తులాల వెండి పట్టగొలుసులు, ఆరువేల నగదు, దొంతరబోయిన భిక్షపతి ఇంట్లో రూ 2లక్షల 80వేలు,బండి మల్లవ్వ ఇంట్లో 25్నలాల వెండి తులం బంగారం . 4వేల నగదు చోరికి గురైయ్యాయి . సమాచారం అందుకున్న చేర్యాల సీఐ శ్రీను , కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు చోరీలు జరిగిన ఇండ్లను పరిశీలించి, క్లూస్ టీం సహాయంతో వేలి ముద్రలను సేకరించారు. సీఐ శ్రీను మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అలాగే ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు... ఇళ్లకు తాళాలు వేసి వేరే గ్రామాలకు, తీర్థ యాత్రలకు వెళ్లే వారు ఇంట్లో బంగారు ఆభరణాలు, నగదు ఉంచుకోవద్దని బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలని తెలిపారు.ఎవరైన అనుమానంగా కనబడిన 100కు సమాచారం అందించాలని తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికలలో పొత్తు కోసమే స్నేహ సంబంధాలు

– మేడిగడ్డ ప్రాజెక్ట్ అవినీతిపై కేంద్రం ఎందుకు విచారణ చేయడం లేదు

– కేవలం ఆరోపణలకే పరిమితం అయ్యారు

– బిజెపి శాసనసభ్యులు మాతో కలిసి ఎందుకు రాలేదు

– బిజెపి, బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రజలకు జవాబు చెప్పాలి

– రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో పొత్తు కోసమే బిజెపి, బీఆర్ఎస్ స్నేహ సంబంధాలు కొనసాగిస్తున్నాయని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్ ని సందర్శించడానికి వెళ్లగా బిజెపి శాసనసభ్యులు మాతో ఎందుకు కలిసి రాలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో అన్ని పార్టీల శాసనసభ్యులు కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి విజిలెన్స్ నివేదిక చూసి ప్రాజెక్ట్ ప్రత్యక్ష సందర్శించడానికి అసెంబ్లీ నుండి వస్తే కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే బిజెపి శాసనసభ్యులు కలిసి రాలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ అవినీతిపై ఎందుకు విచారణ చేయడం లేదని ప్రశ్నిస్తూ ఆరోపణలకు మాత్రమే పరిమితం అయ్యారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు వారి వారి పార్టీల స్నేహ సంబంధాలపై జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.



# "దళిత బంధు" వెంటనే విడుదల చేయాలి

**చిన్నకోదూర్ ,ఫిబ్రవరి13 (ప్రజాజ్యోతి):** అర్హులకు దళిత బంధు నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని .దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి దళితుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. లేని పక్షాన దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.



# దానంపల్లి గ్రామాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్




**చేర్యాల ప్రజాజ్యోతి :** ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా చేర్యాల మండలములోని దానంపల్లి గ్రామాన్ని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్. మంగళవారం రోజున సందర్శనలో భాగంగా గ్రామంలో గల డంపింగ్ షెడ్ ను పరిశీలించి డంపింగ్ షెడ్ లో తడి చెత్త ద్వారా తయారు చేస్తున్న వర్మీ కంపోస్ట్ ఎరువును మరియు పొడి చెత్తను అమ్మడం ద్వారా గ్రామ పంచాయతీకి వచ్చిన ఆదాయం గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి పెరిగిన మొక్కలను చూసి సంతోషం వ్యక్తం చేశారు ,నర్సరీ లో పెంచుతున్న మొక్కల వివరాలు తెలుసుకొని వేసవికాలం సమీపిస్తున్నందున మొక్కల సంరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి కి తెలియజేశారు , మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ను సందర్శించి దాని యొక్క నిర్వహణ గురించి అడిగి తెలుసుకొని వేసవి కాలంలో తాగు నీటి కొరత రాకుండా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న పలు రికార్డులను పరిశీలించి వాటి నిర్వహణ బాగుందని అభినందిచారు. గ్రామంలోని పాఠశాలలను సందర్శించి పదవ తరగతి తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థిని కే.వైష్ణవి ని శాలువా కప్పి అభినందించడం జరిగింది, రాబోయే పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో గల మరుగు దొడ్ల నిర్వాహణ బాగుందని గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రశంసించారు , పాఠశాల ప్రక్కనే ఉన్న అంగన్వాడి కేంద్రాలను సందర్శించి అందించే పౌష్టికాహారం గురించి తెలుసుకోవడం జరిగింది. మొత్తం మీద గ్రామ పంచాయతీ పని తీరు పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం. డి. మహబూబ్ అలీ, పంచాయతీ కార్యదర్శి తరిగొప్పుల రాజు లను అభినందించారు.కార్యక్రమం లో జిల్లా పంచాయతీ అధికారి దేవకీ దేవి ,నియోజక వర్గ ప్రత్యేక అధికారి ఈ .డి . ఎస్సీ కార్పొరేషన్ శ్రీరామ్ రెడ్డి, సి.ఎచ్. గిరిధర్, మిషన్ భగీరథ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనిల్ యాదవ్, ఎ .ఈ ఆర్డబ్ల్యూఎస్ పి.దివ్య, సిద్దిపేట డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున్ రెడ్డి, ఏ. పి. ఓ. మ%శీ%జుల రెడ్డి, మండల స్థాయి అధికారులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## శివంపేట మండల్ నుండి

# నల్గొండకు భారీగా బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు

– మన నీళ్ళు...మన హక్కు. మల్ల పోరు భాటలో నడుద్దాం..మరో ఉద్యమమై గర్జిద్దాం..



**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండల కేంద్రం నుండి మంగళవారం మాజీ సీఎం కెసీఆర్ నల్గొండలో నిర్వహించే సభకు భారీగా బయలుదేరిన బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, మహిళలు,పార్టీ అనుబంధ సంఘాలు నాయకులు,పార్టి శ్రేణులు అభిమానులు భారీగా బయలుదేరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమణగౌడ్, జడ్పీ కో ఆప్షన్ మెంబెర్ మన్సూర్, చంద్ర గౌడ్, శ్రీనివాస్ గౌడ్, యాదగౌడ్, హనుమంత్ రెడ్డి,మహేందర్ రెడ్డి, బిక్షపతి, బిక్షపతి రెడ్డి, సిలివేరి వీరేశం, మండల కో ఆప్షన్ లాయక్,రవి నాయక్, మొదలగు వేంపల్లి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మన నీళ్ల మన హక్కు నీళ్లపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ఎండగట్టాలనేది ముఖ్య ఉద్దేశ్యంగా,మల్ల పోరుబాట పడదాం,,, మరో ఉద్యమమై గర్జిస్దాం అంటూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపుమే–రకునల్గొండ భారీ సభకు బయలుదేరుతున్నామని తెలిపారు,

# సిసిఐ, పత్తి కొనుగోలులో తప్పని రైతులకు కష్టాలు

## – తేమ(మచర్) పేరుతో దోపిడీ – ఆందోళనలో రైతులు





**కంగ్టి ఫిబ్రవరి 13, (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ రంగ సంస్థ అయిన సిసిఐ ద్వారా జరుగుతున్న పత్తి కొనుగోలు లో రైతుల కు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రైవేటు లో తీవ్రంగా నష్టపో తున్న రైతులు కేంద్ర ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తి పంట కొనుగోలు చేయించడం వల్ల కొంతమేర లాభం చేకూరుతుందని బావించిన తరుణం లో మరింత దోపిడీ ఎక్కువ అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంగారెడ్డి జిల్ల కంగ్టి మండలం లోని పత్తి కొనగోలు కేంద్రలలో రైతులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని రైతులు గగ్గోలు పెడుతున్నారు. సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం లో రైతులకు క్వింటాలు ధర రూ 7,020 రూపాయలు ఉ ండగా పత్తి (తేమ) మచర్ ను 18% ఉండగా, గత నేల రోజులు నుండి క్వింటాలు రూ 6,920, తగ్గించారని, రైతులకు కేవలం 8% మచర్ (తేమ )ఉ ండాలని రైతులను ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. ప్రయివేట్ లో రేటు తగ్గడం వల్ల అక్కడ అమ్మలేక సిసిఐ కొనుగోలు కేంద్రం కు తెచ్చుకోలేక ఇబ్బంది పడుతున్నామన్నారు. పత్తి బండి వెళ్లె గేటు దగ్గర రేటు ఒక్కటి నిర్ణయించి, లోపల మరో రేటును నిర్ణయించి తగ్గిస్తున్నారని రైతులు వాపోతున్నా రు. తక్ పట్టి లో సైతం ఆపరేటర్ వ్యత్యాసం చూపుతూ మరో రేటు వేయడం తో, క్వింటాల్ కు సుమారు 100 రూపాయలు తక్కువ వేసి బిల్లు చేయడంతో నష్ట పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు లకు ఒకన్యాయం, దళారుల కు ఒక న్యాయం అని తీవ్రంగా విమర్శిస్తున్నారు. అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరారు.

# ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి: నెహ్రూ యువ కేంద్రం



**సంగారెడ్డి ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని తార ప్రభుత్వ కళాశాలలో హెచ్ఐవి మరియు ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్ట్ అధికారి కె డానియల్ మాట్లాడుతూ ఎయిడ్స్‌కు సంబంధించిన సమస్యలను అర్థం చేసుకోవడం, నివారించడం మరియు పరిష్కరించడంలో ఎయిడ్స్ విద్య యొక్క ప్రాముఖ్యత ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా గుర్తించబడింది. ఎయిడ్స్ విద్యను వ్యాప్తి చేయడానికి ముఖ్యమైన కారణం కళంకం మరియు వివక్షను తగ్గించడం. హెచ్.ఐ.వి సంబంధిత కళంకం చాలా తరచుగా అజ్ఞానం, ఆగ్రహం మరియు చివరికి కోపంతో కూడి ఉంటుంది, కొన్నిసార్లు పక్షపాతం మరియు భయం యొక్క ఫలితం విపరీతంగా ఉంటుంది, హిప్ హెచ్.ఐ.వి పాజిటివ్ వ్యక్తులు కాల్చివేయబడతారు, అనేక అభివృద్ధి చెందిన దేశాలలో కూడా వారి ఇళ్లను వదిలి వెళ్ళవలసి వస్తుంది. సానుకూల వ్యక్తుల పట్ల వివక్ష చూపడం వల్ల ఎయిడ్స్ మహమ్మారి వ్యాప్తి చెందడానికి సహాయపడుతుంది – ప్రజలు హెచ్.ఐ.వి కోసం పరీక్షించబడతారేమోనని భయపడితే, ఆపై వారు తెలియకుండానే మరొకరికి సంక్రమణను పంపే అవకాశం ఉంది. అందువల్ల హెచ్ఐవి/ఎయిడ్స్ ఉన్నవారికి లేదా అస్సలు లేని వ్యక్తులకు ఎయిడ్స్ విద్య సమానంగా ముఖ్యమైనదిబీ తమను తాము ఎలా రక్షించుకోవాలో తెలియకపోతే దాదాపు ప్రతి ఒక్కరూ హాని కలిగి ఉంటారు. అలాగే ఎయిడ్స్ పైన అవగాహన విద్య అనేది హై రిస్క్ గ్రూప్లకు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలను లక్ష్యంగా చేసుకోని అవగాహన పర్చలి. హై రిస్క్ బిహేవియర్ గ్రూప్ కోసం సంబంధిత ఎయిడ్స్ విద్య అవగాహన మొదలైనవి ప్రభుత్వంచే విస్తృతంగా చేయబడుతున్నాయి. తమ తమ గ్రామాలలో ఎయిడ్స్ పై అవగాహన కల్పించాలని వారు అన్నారు. 2030 నాటికి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. గ్రామీణ యువత వీటి పైన అవగాహన నివారణ నిర్మూలన విషయాలు తెలుసుకోవాలని, ఈ



మహమ్మారిని తరిమి కొట్టడం అందరి బాధ్యత అని వారన్నారు. తదనంతరం హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం లో భాగంగా యువతి యువకులకు వ్యాసరచన పోటీలు మరియు చిత్రలేఖనం, క్విజ్ కాంపిటేషన్ నిర్వహించడం జరిగింది ఇందులో గెలుపొందిన యువతీ య–ువకులకు ప్రథమ బహుమతి 900 రూపాయలు క్యాష్ ప్రైస్ , ద్వితీయ బహుమతి 650 రూపాయలు క్యాష్ ప్రైస్, తృతీయ బహుమతి 350 రూపాయలు క్యాష్ ప్రైస్ ఇవ్వడం జరిగింది, మూడు పోటీల్లో మొత్తం 9 మంది విజేతలుగా నిలిచారని ఉమ్మడి మెదక్ జిల్లా కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఎస్. ఎస్. రత్న ప్రసాద్, ఎన్ఎస్ఎస్ పీఓస్ డాక్టర్.జగదీశ్వర్, డాక్టర్. ఏ. వెంకటేశం,డాక్టర్.ఐ. క్యూఏసి. ఏ. వి శర్మ,ఐసీటీసీ కౌన్సిలర్ కె సురేష్ బాబు స్కోప్ ఎల్ డబ్ల్యూ ఎస్ నగేష్,సి.డబ్ల్యూ. సి. సభ్యులు వెంకటేశం మరియు ఎన్.వై.కె వాలంటరీలు సాయిరాం ,అజయ్ యాదవ్,అనిల్ రెడ్డి ,రాజు పాల్గొన్నారు.

# కల్హేర్ మండల బీజేపీ అధ్యక్షునిగా యెన్నం అనిల్ రెడ్డి



**కల్హేర్ ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షునిగా బీబీపేట్ గ్రామానికి చెందిన యెన్నం అనిల్ రెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. అనిల్ రెడ్డి గతంలో ఏబీవీపీ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బీజేపీ బలోపేతం కోసం కృషి చేస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సహకారంతో మండల అభివృద్ధి

## – శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా



**శివంపేట ప్రజాజ్యోతి:** గత ప్రభుత్వం పాలనలో పాలకుల నిర్లక్ష్యం వల్ల శివంపేట మండల అభివృద్ధి కుంటుపడిందని, శివంపేట మండలం ను అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడమే తన ముందున్న లక్ష్యమని శివంపేట మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ పులుమామిడి స్రవంతి నవీన్ గుప్త అన్నారు,నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో శివంపేట మండల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని వారు అన్నారు, గతంలోనూ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ, కొండ సురేఖ లను కలిసి మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయవలసిందిగా కోరామని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు,అందులో భాగంగానే మంగళవారం మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు ను నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డితో కలిసి అల్వాల్ లో ని హనుమంతన్న నివాసంలో కలిసిన శివంపేట మండల అభివృద్ధికి సహకారం అందించాలని అలాగే శివంపేట మండలంలో ఒకరోజు పర్యటనకు రావాల్సిందిగా కోరమని తెలిపారు,ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేష్ గుప్తా తదితరులు ఉ న్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతుల పంపిణీ

## – ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్




**కంగ్టి, ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి)** సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కంగ్టి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పదవ తరగతి లో మొదటి బహుమతి సలోమి, రెండవ బహుమతి నందిని, ఎనిమిదవ తరగతిలో నందిని కి స్థానిక తాసిల్దార్ విష్ణు సాగర్, డిప్యూటీ తహసిల్దార్ జుబేర్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ సంఘాలు ఉద్యమాలు పోరాటలే కాకుండా విద్యార్థులపై ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల మానసిక ఉ ల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తుందని అన్నారు. విద్యార్థి సంఘం విద్యార్థినులకు ఆట పోటీలు అదేవిధంగా టెన్త్ టాలెంట్ టెస్ట్ లాంటివి నిర్వహించి వారిలో దాగి ఉన్న సృజనాత్మక వెలికితీస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు పవన్, కెవిపిఎస్ మండల అధ్యక్షులు రాహుల్, అధ్యాపకులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ప్రయోజనాలపై అన్ని నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి



**హైదరాబాద్(ప్రజాజ్యోతి'):** సఫాయి కర్మచారుల జాతీయ కమిషన్ గౌరవాధ్యక్షుడు శ్రీ ఎం వెంకటేశన్ తెలంగాణ రాష్ట్ర పర్యటన సందర్భంగా ఈరోజు బేగంపేటలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో %హాదీ×%లో మోహరించిన హౌస్ కీపింగ్ సిబ్బందితో సంభాషించారు. %హాదీ× హజ/రూ% సంక్షేమ సంఘం ప్రతినిధులు మరియు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల ప్రతినిధులతో కూడా శ్రీ వెంటకేశన్ సంభాషించారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ పని పరిస్థితుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేయగా, అటువంటి సిబ్బందికి ప్రాథమిక మరియు ప్రధాన యజమానులు వేతనాలు మరియు సామాజిక ప్రయోజనాలపై అన్ని నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని చైర్మన్ నొక్కి చెప్పారు. అటువంటి ఉ ద్యోగులకు వారి హక్కులు మరియు అర్హతల గురించి అవగాహన కల్పించడంపై కూడా ఆయన ఉ ద్ఘాటించారు. ఈ సందర్భంగా ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ జనరల్ మేనేజర్ శ్రీ దేబాశిష్ మిత్ర మాట్లాడుతూ, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం సూచించిన నిబంధనలకు కట్టుబడి ఆరోగ్యవంతమైన పని ప్రదేశంలో ఎస్‌బిఐ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. శ్రీ జితేంద్ర శర్మ, %ణ+వీ ఉ జణూ, హాదీ×% హైదరాబాద్ సర్కిల్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద సమాజంలోని బలహీన వర్గాల ప్రయోజనాల కోసం బ్యాంక్ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ప్రస్తావించారు. ఎస్‌బిఐ ఎజిఎం (హెచ్ఆర్) శ్రీ డి హరికృష్ణ ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది.